## ఇందిరా మహిళా శక్తి మహిళలకు వరం...

**సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**
**సిటీజన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...**
**26 మంది విశిష్ట మహిళలకు పురస్కారాలు...**



జగిత్యాల మార్చి 8 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం మహిళలకు వరంలా కార్యక్రమాలను చేపట్టడం హర్షనీయమని అలాగే మహిళలకు పూర్తి భద్రత కల్పించేలా చట్టాలను మార్చాలని మగవారితో సమానంగా ప్రతి అవకాశం మహిళకు దక్కేలా చూడాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రావణి సాంస్కృతిక సంస్థ సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు ఈసందర్భంగా విశిష్ట న్యాయవాదులు పి లావణ్య డి రమ్యకృష్ణ లను మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ బైరి రాధ సోషల్ వర్కర్ జే సుమలత అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి శారద నాగమణి రెవెన్యూ ఉద్యోగిని రాణి తోపాటు 26 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను మహిళా రత్న పురస్కారాలతో హరి ఆశోక్ కుమార్ రిటైర్డ్ తహాశీల్దార్ పి హన్మంత్ రెడ్డి వ్యవసాయ అధికారి డి విఠల్ చేతుల మీదుగా సన్మానించారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ 2025 ఏడాది ఆక్సీలరేట్ ఆక్షన్ అనే ఓ కొత్త థీమ్ తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నామన్నార న్యాయ వాదులు లావణ్య రమ్యకృష్ణ లు వివిధ మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి శ్రావణి సంస్థ అధ్యక్షులు దిండిగాల విఠల్ బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ సీనియర్ సిటీజన్స్ జగిత్యాల మండల అధ్యక్షురాలు బైరి రాధ న్యాయవాదులు పి లావణ్య దారం రమ్యకృష్ణ నక్క ఇంద్రయ్య యాకూబ్ హుస్సేన్ రెవెన్యూ మహిళా శిశు సంక్షేమ పెన్షనర్స్ సీనియర్ సిటీజన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ఆర్టీసి డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల డిపో లోని మహిళా కండక్టర్లు ప్రతి రోజు బస్సులో ప్రయాణించే కొంత మంది ప్రయాణికులతో నిర్వహించారు అలాగే డిపో మేనేజర్ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ డిపో లోని మహిళ కండక్టర్లకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతుల అందజేసి శాలువాలతో సన్మానించారు అలాగే ప్రతి రోజు బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు కూడా శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు అలాగే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపో మేనేజర్ మహిళామణుల గురించి ప్రసంగించారు ఈకార్యక్రమంలో డిపో మహిళలు మహిళా ప్రయాణికులు అధిక సంఖ్యలో డిపో ఉద్యోగులు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

## విలేఖరి ముసుగులో అక్రమాలు...

**అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆర్ఆర్ న్యూస్ విలేకరి అరెస్ట్**



మేట్ పల్లి మార్చి 08 (వుదయం విలేఖరి) విలేఖరిగా చలామణి అవుతూ అమాయకుల నుండి అక్రమ వసువులకు పాల్పడుతూ ప్రభుత్వ అధికారులపై నిరాధారోపణలు చేస్తున్న గట్టపల్లి రాజశేఖర్ అనే వ్యక్తిని మెట్పల్లి పోలీసులు శనివారం అరెస్టు చేశారు గట్టెపల్లి రాజశేఖర్ (36) జగిత్యాల మండలం పొలాన గ్రామానికి చెందిన ఈ వ్యక్తి మెట్పల్లి కళానగర్లో ప్రస్తుతం నివాసం ఉంటున్నారు ఇతను గత కొంతకాలంగా విలేకరిగా చెప్పుకుంటూ జీవిస్తున్నాడు ఆర్ఆర్ న్యూస్ పేరిట యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు ఇతర ఆదాయ మార్గాలు లేకపోవడంతో విలేకరి ముసకుల అమాయక ప్రజలు వ్యాపారులు ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడు వివిధ సమస్యలతో ఉన్న అమాయక ప్రజలను గుర్తించి తాను విలేకరులని పోలీసులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి వారి సమస్యలను పరిష్కరిస్తారని చెప్పి డబ్బులు వసూలు చేసేవాడు గతంలో ఇలా రెండు మూడు సార్లు మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వద్దకు కొందరిని తీసుకెళ్లి పైరవీ చేసి డబ్బులు సంపాదించాలని ప్రయత్నించాడు అయితే సర్కిల్ ఇన్స్పెక్టర్ పైరవీలకు అవకాశం ఇవ్వకుండా బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించారు దీంతో రాజశేఖర్ సిఐపి కోపం పెంచుకొని వారి ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించాడు ఈ క్రమంలో ఫిబ్రవరి 12 2025న రాజేశ్వరరావు పేటలో అక్రమమురం రవాణాను అడ్డుకోవడానికి వెళ్లిన ఇరిగేషన్ సబ్ డివిజన్ డిఈఈ నక్కంపల్లి అరుణోదయ కుమారును కొందరు వ్యక్తులు అడ్డుకొని బ్లాక్ మెయిల్ చేసి 1,50,000 వసూలు చేసినట్లు రాజశేఖర్ తెలుసుకున్నారు దీంతో రాజశేఖర్ కూడా అరుణోదయ కుమారుని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయాలని పథకం వేశారు మార్చి 5 2025న ఎస్సారెస్పీ క్యాంపులో అరుణోదయ కుమార్ ఉండగా రాజశేఖర్ అతన్ని బెదిరించి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు డబ్బులు ఇవ్వకపోతే తన న్యూస్ లో తప్పుడు కథనాలు ప్రశ్నిస్తానని చంపేస్తానని బెదిరించారు భయపడిన అరుణోదయ కుమార్ తన వద్ద ఉన్న ఐదువేల రూపాయలు రాజశేఖర్కి ఇచ్చే మిగతా డబ్బులు తర్వాత ఇస్తానని చెప్పారు ఆ తర్వాత రాజశేఖర్ ఈ విషయాన్ని అడ్డుపెట్టుకొని మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీసుల ప్రతిష్టను దెబ్బతీయాలని భావించి సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేశారు ఆర్ఆర్ న్యూస్ తెలంగాణ అనే వాట్సాప్ గ్రూప్ లో ఒక రౌడీషీటర్ ఇరిగేషన్ అధికారి నుండి 1,50,000 రూపాయలు రూపాయలు తీసుకున్న రౌడీ షీటర్ అని స్థానిక సీఐ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని సీఐపై ఆర్ఆర్ న్యూస్ తెలంగాణకు ఆశ్రయించిన ఇరిగేషన్ అధికారి అని సిఐ ఎవరికి అమ్ముడుపోయారు..? అనే తప్పుడు కథనాన్ని ప్రశ్నించాడు ఈ వార్తను చూసి అరుణోదయ్ కుమార్ ను మళ్లీ బ్లాక్ మెయిల్ చేసి మిగతా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇట్టి విషయం పై డిఈఈ అరుణోదయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు అరుణోదయ్ కుమార్ ఫిర్యాదు మేరకు మెట్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి శనివారం ఆర్ఆర్ న్యూస్ రాజశేఖర్ ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు

## ఇష్ట రెస్టారెంట్ పురులతో కూడిన బిర్యాని...

**బిర్యానీ తిందామని వెళ్తే బిర్యానీలో ప్రత్యక్షమైన బొద్దింక...**
**అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఎందుకు కారణమా...?**
**ఇప్పటికైనా అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలి...**



కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఇష్టా రెస్టారెంట్ లో బిర్యానీ తిందామని వెళ్లాగా పురుగులతో కూడిన బిర్యానీ పెట్టారు ఆ బిర్యానికి 1200 రూపాయల బిల్లు వేశారు ఇది అధికారుల నిర్లక్ష్యం వళ్లే నిత్యం హోటల్స్ అలాగే టిఫిన్ సెంటర్ లో ఇలా ఎన్నో జరిగిన కూడా అధికారుల పర్యవేక్షణ కరువైందని పురుగులతో కూడిన వంటలు చాలా వరకు చూసిన హోటల్ రెస్టారెంట్ వారిపై తుతూ మంత్రం గానే ఫైన్ వేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇకనైనా అధికారులు ఇలాంటి రెస్టారెంట్ హోటల్ వాటిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని యెడల ప్రజల ప్రాణాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు కావున ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటి రెస్టారెంట్ హోటల్ల లో నిత్యం తనిఖీలు నిర్వహించాలని కోరారు

## ఇష్ట రెస్టారెంట్ లో మున్సిపల్ అధికారుల తనిఖీలు...

**నిల్వ ఉన్న ఆహార పదార్థాల స్వాధీనం...**
**వంటకు ఉపయోగించే పాత్రలు సరిగా లేని కారణంగా 10 వేల జరిమానా...**






మున్సిపల్ కమిషనర్ వి రామకృష్ణ కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ వి రామకృష్ణ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని ఇష్ట రెస్టారెంట్ పై శనివారం న్యూస్ పేపర్ లో వచ్చిన కథనం ప్రకారం పట్టణ ప్రజల ఫిర్యాదుల మేరకు ఇస్తా రెస్టారెంట్ పై దాడులు నిర్వహించి నిల్వ ఉన్న ఆహార పదార్థాలను స్వాధీన పరచుకొని వాళ్లు వినియోగించే నూనె పాత్రలు క్లీన్ గా ఉన్నాయా లేవా పరిశీలించి సుమారుగా 10 వేల రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలిపారు ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి రామకృష్ణ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేధించాలని హోటల్స్ రెస్టారెంట్ లను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ క్రాంతి కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## 2,50,000 రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించిన

**ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్**




ఆలంపూర్ మార్చి 8 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలానికి చెందిన మస్కే శారదమ్మ అనారోగ్య సమస్యల వల్ల బాధపడుతూ ఉండటం తో అత్యవసర చికిత్స అవసరం ఉందని ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ .ఏ.సంపత్ కుమార్ కి తెలియగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా రెండు లక్షల యాభై వేల రూపాయల ను మంజూరు చేయించారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ ఓ సి ని మంజూరు చేయించిన ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ కి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జలసాధనలో రాష్ట్ర మంత్రులతో కలిసి పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) జల సౌధలో భాగంగా రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ లర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు అనంతరం మీడియాతో మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు మాట్లాడారు

## మహిళా సాధికారిక తోనే సమాజ అభివృద్ధి...

**జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయం...**
**జిల్లా పోలీస్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...**

జగిత్యాల మార్చి 08 (వుదయం ప్రతినిధి) మహిళ సాధికారిక తోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించి విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందిని ఎస్పి సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు ఈ సంధర్భంగా ఎస్పి మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని వారు ఏదైనా సాధించగలరన్నారు మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళా పోలీసు అధికారులు సిబ్బంది సమర్థవంతంగా పని చేస్తున్నారని పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని గృహ హింస వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని తమ వృత్తి పరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి తెలిపారు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు డిఎస్పిలు రఘు చంధర్ రాములు మహిళా ఎస్ఐ లు గీత సుప్రియ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు ఏస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబులు హోం గార్డ్స్ పాల్గొన్నారు

## మహిళల చేతుల్లోనే భవిష్యత్తు



నారాయణపేట టౌన్ మార్చ్ 08(వుదయం ప్రతినిధి) పిల్లల భవిష్యత్తు కానీ, ఇంటి భవిష్యత్తు కానీ దేశ భవిష్యత్తు కానీ మహిళల చేతుల్లోనే ఉందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఆధ్వర్యంలో మహిళలకు పెద్ద ఎత్తున చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్ధ మహిళలు,మున్సిపల్ మాజీ మహిళా కౌన్సిలర్ల ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నాగురావు నామాజీ మాట్లాడుతు భవిష్యత్తు మొత్తం మహిళల చేతుల్లోనే ఉందని అన్నారు.ఇంటికి ఊరికి దేశానికి ఉపయోగపడే పిల్లలను తయారు చేయడం ఒక మహిళగా అమ్మకే సాధ్యం అన్నారు.మహిళలు తమ పిల్లలను ఉత్తములుగా దేశం కోసం పనిచేసే వారిని తయారు చేయాలనీ కోరారు.అలాంటి అమ్మ పెంపకంలో పెరిగిన నరేంద్ర మోడీ దేశానికి ప్రధానమంత్రి అయ్యారని అన్నారు.అందుకే నరేంద్ర మోడీ మహిళల సంక్షేమం కోసం ఆలోచించారని అన్నారు.ప్రధాన మంత్రి కాగానే మొట్ట మొదటగా ప్రతి ఇంటికి మరుగు దొడ్డి నిర్మించాలని ప్రకటించారని అన్నారు. ఆప్రకటనతో దేశంలో విపక్షాల నాయకులు నవ్వుకున్నారనీ అన్నారు.కానీ మోడీ తీసుకున్న నిర్ణయం తో నేడు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించి మహిళల ఆత్మగౌరవం కాపాడారని అన్నారు. అంతే కాకుండా మహిళల కోసం ఉజ్వల పథకం, భేటీ పడావో భేటీ బచావో ,సుకన్య సమృద్ధి యోజన లాంటి అనేక పథకాలు అమలు చేస్తూ మహిళలకు అండగా నిలిచారనీ అన్నారు.మహిళలు తమ పిల్లలను ఉత్తమ మార్గంలో పెంచి ప్రధాని మోడీ కి దేశానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్, కార్యదర్శి సుజాత కృష్ణ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,మాజీ కౌన్సిలర్లు ప్రమీల బాయి,అనూష,జయశ్రీ,,ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కృష్ణ,పట్టణ కోశాధికారి ని. హన్మంతురావు,నాయకులు ఉమాకాంత్,చేతన్,అర్జున్,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యతోనే వికాసం : మెదక్ ఎమ్మెల్యే



మెదక్, ( 2025 మార్చ్ 08 వుదయం ప్రతినిధి : రామాయంపేట పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన మూడవ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేవలం చదువుకే పరిమితం కాకుండా.. ఒక వ్యక్తిగా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని బోధిస్తున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మహిళా దినోత్సవ సందర్భంగా తన తల్లిని సత్కరించిన మంత్రి

హుస్నాబాద్, మార్చి08(వుదయం ప్రతినిధి): మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వారి స్వగృహంలో తన మాతృమూర్తికి పాదాభివందనం చేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీరత్వము, ధీరత్వం , మాతృత్వం కలిగి భవిష్యత్ అనే అంశానికి మాతృమూర్తి కారణమైన సందర్భంలో మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## సమాజానికి దిక్సూచి మహిళలు



నారాయణపేట టౌన్ మార్చ్ 08(వుదయం ప్రతినిధి) సమాజానికి దిక్సూచిమహిళలు అని మహిళలను గౌరవించాలని అన్ని రంగాల్లో మహిళకు సమూచిత న్యాయం కల్పించాలని మాజి కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా సింగర్ బేస్ హనుమాన్ దేవాలయంలో స్వామి వారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహిళలను పూల మాల శాలువ సత్కరించి మిఠాయి డబ్బాలను అందించారు. ఈసందర్బంగా కాకర్ల నారాయణ మ్మ మాట్లాడుతు పదివి ఉన్న లేకున్నా నిరంతరం సైనికునిలా మీ సమస్యలను తన సమస్యగా భావించి పరిస్కారం అయ్యేవరకు పోరాడతానని పదవి ముఖ్యం కాదని ప్రజసేవా పరమార్థమని అన్నారు.ఈకార్యక్రమంలో కాంబ్లె సుమిత్ర బాయి,కోస్గి సరోజనమ్మ, సద్గనమ్మ,కెంచి సాంతమ్మా, అంబుబాయి, నర్సమ్మ,నిర్మల, తారబాయి, అనంతమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు

### మహిళ బిల్లులో బి.సి. మహిళలకు జనాభా ప్రకారం సబ్-కోటా ఇవ్వాలి

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్ మార్చి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీప్రధాన మంత్రి నరేంద్ర మోడి మహిళల పక్షపాతి అన్నీ రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆలోచిస్తున్నారు. బి.సి. మహిళలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. పార్లమెంట్ లో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బి.సి. మహిళల కు రాజ్యాధికారం దక్కుతుందని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అన్నారు. బి.సి మహిళకు సబ్ కోటా కల్పించాలని కోరుతూ ఈ రోజు విద్యానగర్ బి.సి భవన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు బి.సి మహిళ నాయకురాలు జాతీయ కన్వీనర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో లక్ష్మి, లతా, మంజు వాణి, విజయ లక్ష్మి, రేణుకా, జయంతి తదితరులు మహిళలు పాల్గొని ప్రసంగించారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





శేర్లింగంపల్లి మార్చి08(వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శేర్లింగంపల్లిలోని జంట సర్కిళ్ల పరిధిలో పలు కాలనీలలోని మహిళలతో కలిసి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఎం.వి.ఆర్ గ్రూప్స్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ దాడి బోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షుత వహించగా ముఖ్య అతిథులుగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలోని ఆచార్య దేవ రెడ్డి విజయలక్ష్మి ఎం.వి.ఆర్ గ్రూప్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ఆకాశంలో సగం జనాభాలో సగం గా వెలుగుతున్న మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా అద్భుత ప్రగతి సాధిస్తున్నారని ఆయన కొనియాడారు. తల్లిగా, చెల్లిగా, గృహిణిగా, ఇల్లాలిగా, పలు బాధ్యతలతో తమకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మగవాళ్ళ విజయం వెనక స్త్రీ పాత్ర ఎంతో ఉందని, అలంటి స్త్రీ అన్ని రకాలుగా ముందడుగు వేయాలని సమాజ స్థాపనకు వారి కృషి ఎంతో ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఆచార్య దేవా రెడ్డి విజయలక్ష్మి ప్రసంగిస్తూ దేశ ఆర్థిక స్థితిని సురక్షితంగా కాపాడుతున్న స్త్రీ సమాజాన్ని ప్రభుత్వం గుర్తించి అన్ని రంగాల్లో స్త్రీలకు ప్రోత్సహిస్తుందని ఆమె అన్నారు. ప్రతి స్త్రీ తను ఎదుగుతూ తన తోటి మహిళల పట్ల అదే భావంతో వారి ఎదుగుదలకు తన వంతు కృషిచేసి దేశానికే కాక ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలోని 85 మంది ఉత్తమ మహిళల పురస్కారాలతో సాంప్రదాయబద్ధంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయ జ్యోతి, శ్రీమతి మేకల విజయలక్ష్మి, శ్రీమతి వాణి, సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, జనార్ధన్, విజయలక్ష్మి, సుశీల ,జివి రావు, శివరామకృష్ణ ,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వర్గ మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు!

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్
- హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రారంభోత్సవం
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె. లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ లు

హనుమకొండ, మార్చి 08(వుదయం జిల్లా ప్రతినిధి) : సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతి ని కొనసాగించుకోవచ్చునని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, విబి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను



పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. తేదీ 8.3.2025 శనివారం రోజున కాళోజీ కళాక్షేత్రం హనుమకొండ లో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ గారు హాజరై మాట్లాడుతూ "కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం.

సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారు అని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్



శేర్లింగంపల్లి మార్చి08(వుదయం ప్రతినిధి): మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ముందడుగు వేస్తూ తమకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామంలో బిక్షపతి యాదవ్ మరియు బిజెపి నాయకులు రవి కుమార్ యాదవ్ తో కలిసి తన నివాసంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో విజయాలను సాధిస్తూ సమసమాజ నిర్మాణానికి మేము సైతం అంటూ ముందడుగు వేయటం చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. విద్యారంగంలో, వైద్య రంగంలో, నే కాకుండా రాజకీయ రంగంలో కూడా ఉన్నత పదవులు అధిరోహించి సమాజానికి సేవ చేస్తున్నారని ఆయన కొనియాడారు.

ఎంత ఉన్నత స్థితికి వెళ్లిన కొంత వివక్షతకు గురికావడం బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. అన్ని రంగాలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి వారి ఎదుగుదలకు ప్రతి పార్టీ ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు వరలక్ష్మి, ఉదయలక్ష్మి ,రమ, శశి, రజిని, మహంతి ,హేమ, ఆశ ,శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళ దినోత్సవం



ముధోల్, మార్చ్8 (వుదయం ప్రతినిధి)ముధోల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ కానిస్టేబుల్ ను సన్మానించిన సిఐ గుమ్మడి మల్లేష్, ఎస్సై సంజీవ్ కుమార్.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



నిజాంసాగర్, మార్చి 08 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని కోన తాండకు చెందిన బోడ ప్రేమ్ సింగ్ అనే యువకుడు అదృశ్యమైనట్లు వారి కుటుంబీకులు నిజాంసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ గతంలో సైతం సదరు యువకుడు ఇంట్లో చెప్పకుండా వెళ్లే వచ్చేవాడని ప్రస్తుతం ఇది నుండి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో తన భార్య గంగుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సదరు యువకుని ఆచూకీ కొరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## ఎస్సార్ ప్రైమ్ లో ఘనంగా సైన్స్ టెక్నోఫియా





సంగెం మార్చి08(వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా బట్టుపల్లి లోని ఎస్ ఆర్ ప్రైమ్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలో పాఠశాల ముఖ్యఅతిథిగా జోనల్ కోఆర్డినేటర్ శ్రీమతి అనుపమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత రెడ్డి సైన్సు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. పిల్లలలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పిల్లలను ప్రోత్సహిస్తాయని, తెలిపారు. భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుకు సాగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, సైన్స్ అనేది పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండ ఇలాంటి నైపుణ్యతను ప్రాజెక్టుల ద్వారా ప్రదర్శించి ఆచరనలో పెట్టడం పిల్లలకు చాలా అవసరం అని, ఆసక్తిని పెంచుతుందని ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదా రెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి పేర్కొన్నారు.

## మహిళల భద్రతతో పాటు సురక్షిత ప్రయాణం

### ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోండి



ముధోల్, మార్చ్8 (వుదయం ప్రతినిధి)ముధోల్:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ముధోల్ మండలం లోని అష్ట వెల్లి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు కండక్టర్ సుధాకర్ బాబు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు పుష్పగుచ్ఛం అందించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళల భద్రతతో పాటు సురక్షిత ప్రయాణం కోసం ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

### పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్





సంగెం మార్చి08(వుదయం ప్రతినిధి): సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్ అన్నారు. సంగెం మండలంలోని గవిచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ మహిళ సాధికారత తోనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సమాజం అభివృద్ధి మహిళల చేతుల్లోనే ఉందని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుధ, ఆశ కార్యకర్తలు, సంధ్యారాణి, రజిత, జ్యోతి, రమాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ శీలం లింగమూర్తి, అంగన్వాడీ టీచర్ హేమలత, సిఏ నారాయణమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది వెంకటేశ్వర్లు, రాంబ్రహ్మం, బక్కం రాజు, ఏలియా, సారయ్య, సుబ్బలక్ష్మి, ఉప్పలయ్య రవి, రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 08 (వుదయం ప్రతినిధి ): కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు శ్రీమతి మెరుగు విద్యా చందన, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) %ఌ% డిఆర్డిఏ భద్రాద్రి కొత్తగూడెం హాజరు కావడం జరిగింది. విశిష్ట అతిథులుగా శ్రీమతి శాంతపురి సుజాత, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, భద్రాచలం శ్రీమతి డాక్టర్ సాగరిక కట్ట అబ్స్టెట్రిషియన్ %ఌ% గైనకాలజీ అండ్ లాప్రోస్కోపీ సర్జన్ మాతా శిశు హాస్పిటల్ కొత్తగూడెం హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమమునకు కన్వీనర్ గా కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ సింగరేణి సేవా అధ్యక్షురాలు జి.పద్మజా కోటిరెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలకు చేరాలని, ప్రతి ఒక్క మహిళ ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని, కష్టపడి చదివి ఉన్నత స్థాయిలను చేరుకోవాలని అన్నారు. ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే మహిళలను చైతన్యం వచ్చిందని, మునుముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. అలాగే ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడే సుఖసంతోషాలు వర్ధిల్లుతాయని అన్నారు.



ఈ సంవత్సరమునకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యాక్షన్ను వేగవంతం చేయండి అనే థీమ్‌తో జరుపుకుంటున్నారు. ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే, మహిళల పురోగతిని వేగవంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా వ్యూహాలు, వనరులు మరియు కార్యకలాపాలను గుర్తించి, వాటి అమలుకు మద్దతు ఇవ్వడం. మహిళలు సమాజంలో అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందాలి, వారి హక్కులను కాపాడాలి. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మహిళల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలి.నేటి ఆధునిక యుగంలో సాంకేతికత అన్ని రంగాలలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, మహిళలు సాంకేతిక రంగంలో రాణించడం, సమాన అవకాశాలు పొందడం, డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటం వంటి అంశాలపై అవగాహన కల్పించడం ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశం.మహిళ తన యొక్క జీవితాన్ని కూతురుగా, భార్యగా తల్లిగా మంచి బంధువుగా సమాజంలో తన ధర్మాన్ని నెరవేర్చి కుటుంబా నికి నిర్విరామంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ మహిళలుగా శ్రీమతి మెరుగు విద్యా చందన, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) %ఌ% డిఆర్డిఏ భద్రాద్రి కొత్తగూడెం శ్రీమతి శాంతపురి సుజాత, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, భద్రాచలం మరియు శ్రీమతి డాక్టర్ సాగరిక కట్ట అబ్స్టెట్రిషియన్ %ఌ% గైనకాలజీ అండ్ లాప్రోస్కోపీ సర్జన్ మాతా శిశు హాస్పిటల్, కొత్తగూడెం లను సన్మానించడం జరిగింది. అనంతరం సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా వారిచే సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ కార్యక్రమానికి విచ్చేసిన వీక్షకులను అలరించడం జరిగింది. ఆ తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ప్రోత్సాహ బహుమతులను అందించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ నందు అండర్ గ్రౌండ్ లో వివిధ హెూదాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వీసం కృష్ణవేణి, అంబటి మౌనిక, మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేందర్ బాబు, సింగరేణి సేవా ఇంచార్జ్ అధ్యక్షురాలు జి.పద్మాజా కోటిరెడ్డి, జీకే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రమేష్, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఉషశ్రీ ప్రహ్లాద్, షాముండేశ్వరి నరసింహారావు, విజయ సోమశేఖర్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవా సెక్రటరీ వై.అనిత, ఫాతిమా రజాక్, జే. నాగమణి గట్టయ్య, షకీల్, దారా కావ్య వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీలు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలంటే ప్రతి మహిళ విద్యావంతురాలై ఉండాలి**
**మహిళల స్వయం స0వృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి**




నల్గొండ మార్చి 08 (వుదయం ప్రతినిధి): నల్గొండ పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహిళ సాధికారిక కోసం కృషి చేయాలని తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీఎం దొంతి రెడ్డి రమణారెడ్డి, ఏజీఎం మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ దివ్య రెడ్డి, ఏవో తరుణ్ రెడ్డి, కోఆర్డినేటర్లు ఏడీలు వీపీలు మహిళా ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర పాఠశాల లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



ఎండపల్లి, మార్చి 08(వుదయం విలేఖరి): అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం మండలంలోని రాజారాం పల్లి అక్షర ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎల్ఐసి క్లబ్ మెంబర్ రావికంటి సత్యం ఎం డి ఆర్ టి, సి ఎం ఎస్ గేలాక్సీ క్లబ్ మెంబర్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయిని లను శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ,పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇన్చార్జ్ మంగ ,లత, జ్యోతి,రీనా , మహిళ ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని మహిళలకు రాబోయే తరానికి ఎల్ఐసి సేవలు,వినియోగాన్ని వివరించారు, ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నలుగురికి అహిల్యా నారీ శక్తి అవార్డులు అందజేత

మెదక్, ( 2025 మార్చ్ 08 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తాండాకు చెందిన డాక్టర్ శివ సానీక్ష ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. గ్రామీణ ప్రాంతాల్లో ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలకు గాను సానీక్ష ఫౌండేషన్ సభ్యులు ధనావత్ స్వరూప, ప్రత్యూష, స్వాతి, షాలిని ని శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కు చెందిన అహిల్య ఉమెన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పూనమ్ నోముల్వార్ ఆధ్వర్యంలో అహిల్య నారీ శక్తి అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిని సానీక్ష ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివ అభినందించారు. రానున్న రోజుల్లో అందరి సహాయంతో గ్రామీణ ప్రాంతాల్లో తమవంతుగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని డాక్టర్ శివ పేర్కొన్నారు.



# పంట పొలాలలో చనిపోయిన కోళ్ల వ్యర్ధాలు




మెదక్, ( 2025 మార్చ్ 08 వుదయం ప్రతినిధి : నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ తండా గ్రామంలో పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులు చనిపోయిన కోళ్లను పంట పొలాలలో వద్ద వేసి తగలబెట్టడంతో గ్రామస్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తండా వాసులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బ్లడ్ ఫ్లూ నేపథ్యంలో పౌల్ట్రీ ఫామ్ లలో రోజుకు వందల కోళ్లు చనిపోవడం జరుగుతుందని పౌల్ట్రీఫామ్ నిర్వాహకులు చనిపోయిన కోళ్లను పంట పొలాల్లో వేయడంతో కోళ్ల వ్యర్ధాల వాసనకు గ్రామస్తులు గ్రామంలో ఉ ండలేకపోతున్నామన్నారు. అలాగే చనిపోయిన కోళ్లను వీధి కుక్కలు గ్రామంలోకి ఎత్తుక రావడంతో రోగాల బారిన పడే ప్రమాదం ఉందని చనిపోయిన కోళ్లను గుంత తీసి గుంతలో పూడ్చి పెట్టేలా చూడలే కాని రోడ్లపై చనిపోయిన కోళ్ల వ్యర్ధాలను వేయకుండా చూడాలని గ్రామస్తులు ఆవేదన గురయ్యారు. పంట పొలాల్లో చనిపోయిన కోళ్ల వ్యర్ధాలను వేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. కోళ్ల వ్యర్ధాల వాసనతో గ్రామంలో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ఇట్టి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో తండావాసులు సుభాష్ నాయక్, మున్య నాయక్, బాలు నాయక్, భాస్కర్ నాయక్, ఉమ్లా నాయక్, నరేందర్ నాయక్, సురేష్ నాయక్, రాజేందర్ నాయక్, చింటు నాయక్ తదితరులు ఉన్నారు.

# ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు విజయవంతం




ధర్మపురి, మార్చి 08(వుదయం విలేకరి): ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి ఆసుపత్రి జిల్లా లయన్స్ క్లబ్ సహకారంతో ఈ నెల 6న బ్రాహ్మణ సంఘంలో 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 78 మంది కి ఆపరేషన్లు చేయడానికి రేకుర్తి కంటి వైద్య నిపుణులు నిర్ణయించగా. అదే రోజు 51 మందిని రేకుర్తి హాస్పిటల్ నుంచి వచ్చిన బస్సులో హాస్పిటల్ కి తరలించి.వారిలో 41 మందికి నేత్ర వైద్య చికిత్స లను విజయవంతంగా నిర్వహించి ధర్మపురికి తీసుకువచ్చినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. మిగతా పదిమందికి దీర్ఘ కాలిక వ్యాధులు ఉన్నందున శస్త్ర చికిత్స లు చేయలేదని వారికి షుగర్ బీపీ తగ్గిన తర్వాత మళ్లీ వారిని రేకుర్తి హాస్పిటల్ కి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాపర్తి నర్సయ్య కార్యదర్శి స్తంభం కడి రమేష్, జెర్సీ రామకృష్ణ,డిసి జక్కు. రవీందర్, పిన్న శ్రీనివాస్, లైన్స్ క్లబ్ సభ్యులు కొండ వినయ్ కుమార్,రంగ హరినాథ్, పప్పుల శ్రీనివాస, మామిడాల రవీందర్, సర్జరావు, వినోద్ రావు,వెంకటేశ్వరరావు, సాయిని శ్రీనివాస్, గుని శెట్టి రవీందర్,గట్ల శ్రీనివాస్, శ్యామ్ తదితర లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ లో న్యూ స్టార్స్ కొత్తగూడెం టీం రన్నర్స్ గా నిలిచింది



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 08 (వుదయం ప్రతినిధి)రామవరం సాధన గ్రౌండ్లో నిర్వహించిన శ్రావణ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ రన్నర్స్ గా న్యూ స్టార్స్ కొత్తగూడెం టీం నిలిచింది. న్యూ స్టార్ కొత్తగూడెం క్రికెట్ టీం గుమ్మడి నిశాంత్, యుగంధర్, కట్టా లక్ష్మణ్, బాల ఎస్ ఆర్ టి, అర్జున్, వర్ధన్, సాయి, రియాజ్, డివిన్, అఖిల్, తరుణ్ జోషి, రియాజ్, దిలీప్, విశ్వనాథ్ లు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ సభను ఘన విజయం చేద్దాం.

**– పోస్టర్ ను ఆవిష్కరించి జనశ్రేణులకు పిలుపునిచ్చిన – ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

తిరుపతి, మార్చ్ 14(వుదయం ప్రతినిధి). పీఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

శనివారం సాయంత్రం తిరుపతి నియోజవర్గ సన్నాహక సమావేశంలో ఛలో పిఠాపురం పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి జనసైనికులు, వీరమహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీగా జనసేన ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. బహిరంగ సభ విజయవంతంపై



తిరుపతి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ జనసేన ఇన్చార్జులు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు. పదకొండు ఏళ్ళ జనసేన ప్రస్థానంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని ఇటీవలి సాధారణ ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించి రికార్డు నెలకొల్పడంలో మా పార్టీ చీఫ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పమే కారణమని ఆయన స్పష్టం చేశారు. జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ నుంచి జనశ్రేణులకు పవన్ కళ్యాణ్ దశా నిర్ధేశించనున్నట్లు ఆ పార్టీ తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, కార్పోరేటర్లు సికే రేవతి,
నారాయణ, నరసింహాచ్చారి,ఎస్ కే బాబు, పొన్నాల చంద్ర, నరేంద్ర, దూది శివ, ఆదం సుధాకర్ రెడ్డి, యాదవకృష్ణ, వెంకటేశ్వర రావు, హరిశంకర్, బాబ్జి, హేమ కుమార్, సుమన్ బాబు, పగడాల మురళీ, మునస్వామి, ఆకేపాటి సుభాషిణి, కీర్తన, ఆకుల వనజ, లక్ష్మీ, జీవన్, మోహన్, త్రిలోక్, జిమ్ మురళీ, హేమంత్, ఆది, ప్రభాకర్, జానకిరామ్, శ్రావణ్, బాలాజీ, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# భావజాల రంగంలో వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకెళ్ళాలి

**జాన్ వెస్లీ సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి**




హైదరాబాద్,మార్చి08(వుదయం ప్రతినిధి): భావజాల రంగంలో మంచుకొస్తున్న ప్రమాదాన్ని ప్రజలకు వివరించేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు జి రాములు అధ్యక్షతన హైదరాబాద్ (ఆర్ టి సి క్రాస్ రోడ్) లో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కట్టబెట్టేందుకు పూనుకుంటున్నదని, కార్పొరేట్ దోపిడీ ప్రజలకు అర్థం కాకుండా ఉ ండేందుకు భావోద్వేగాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చేందుకు పూనుకుంటున్నదని అన్నారు .వాస్తవాలను, కార్పొరేట్ దోపిడీ ని ప్రజలకర్తమయ్యే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. మైనార్టీలకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.సీనియర్ నాయకులు ఎం వి ఎస్ శర్మ మాట్లాడుతూ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజానీకంలో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టి లౌకిక శక్తులను విశాల ప్రాతిపదికన సమీకరించాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జిల్లా మండల స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల జీవనోపాధిని కుంగదీస్తున్న ఆర్థిక సమస్యల మీద పోరాటం చేస్తూనే ప్రజలలో చీలికలు తీసుకొచ్చే విభజన ,విద్వేష విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దళితులు, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు సిద్ధం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. లౌకిక, అభ్యుదయ తాత్విక భావాలను సంస్కరణ ఉద్యమ నేతల జీవితాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్, ఎండి అబ్బాస్, ఎండి జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయతల అరెస్ట్...

**వివరాలను వెల్లడించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి**



మెట్ పల్లి మార్చి 08 (వుదయం విలేఖరి ) అక్రమ గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నట్లు మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు మెట్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి వేంపేట ఎస్ ఆర్ గార్డెన్స్ ముందు వాహనాలు తనిఖీలు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు ఒక మోటారు సైకిల్ పై రాగా వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించింది వారిని విచారించగా ఇబ్రహీంపట్నం మండలం ఎర్రపూర్ తండాకు చెందిన సునావత్ సాయి నాయక్ అని రెండవ వ్యక్తి నిర్మల్ జిల్లా సత్తెనపల్లి అజ్మీర శ్రీనివాసు నాయక్ వారిద్దరు కలిసి నిర్మల్ నాయక్ కొమ్మ గూడెం వద్ద చహన్ రమేష్ వద్ద 3000 రూపాయలు పెట్టి గంజాయి కొక్కొని మెట్టుపల్లిలో వాటిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఎక్కువ ధరకు విక్రయించడానికి వస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు వెంటనే వారిని అదుపులోకి తీసుకొని గంజాయిని బైకును వారి వద్ద ఉన్న సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి వారిని రిమాండ్ కు తరలించారు పరారీలో ఉన్న చౌహాన్ రమేష్ ను త్వరలోనే పట్టుకొని తగు చర్య తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి



లక్షెట్టిపేట, మార్చి 8 (వుదయం ప్రతినిధి): జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిపై దేశద్రోహం కేసు పెట్టాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, లింగంపల్లి వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు భైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, అలుగునూరి నరేష్, పట్టణ ఉ పాధ్యక్షులు కండె మొగిలి, గుత్తికొండ శ్రీధర్, అద్లూరి శివకుమార్, లింగంపల్లి సుధాకర్, దుంపల భాస్కర్, జక్కుల రాజలింగు, కల్లేపల్లి సునీల్, బన్న శ్రీనివాస్, దాసరి రవి, దేవి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలు...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లోని మహిళలకు సన్మానం....**



మెట్ పల్లి మార్చి 08 (వుదయం విలేకరి) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లోని మహిళలను సన్మానించారు మెట్పల్లి పట్టణంలో జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు పాల్గొని మహిళలను సన్మానించారు మెట్పల్లి పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అందుర్తి హరిత పట్టణ ప్రభుత్వ వైద్యశాల సూపరెండెంట్ లక్ష్మి సంగీత ప్రైవేట్ వైద్యురాలు డాక్టర్ త్రివేణి రెడ్డి ప్రముఖ న్యాయవాది సురక్ష లను సన్మానించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి విచ్చేయగా ఆమెను పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు పట్టణానికి చెందిన వివిధ మహిళ సంఘాల అధ్యక్షురాలను కూడా సన్మానించారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ జాజాల జగన్ రావు జెట్టి సుజాత లక్ష్మి రాధ ఊళ్లేంగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బింగిదొడ్డిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అలంపూర్ మార్చి 8 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం బింగి దొడ్డి గ్రామపంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ పాల్గొను మాట్లాడుతూ విద్య, వైద్య, వ్యాపార అన్ని రంగాలలో స్త్రీలు స్వయం సాధికారత సాధించినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుంది. ఎందుకంటే ప్రతి పనిలో ప్రతి జీవంలో స్త్రీలు ముఖ్యం. భూమాతకు ఎంత ఓపిక ఉందో స్త్రీకి కూడా అంతే ఓదార్పు ఉన్నది. కాబట్టి స్త్రీ కూడా విద్య, వైద్య, అన్ని రంగాల్లో రాణించాలి. ఇంటికి వెలుగు ఇల్లాలి చదువు అని మన మేధావులు కవులు చెప్పడం జరిగింది. ప్రతి స్త్రీ కూడా ఏదో ఒక రంగంలో ఉపాధి పొందినప్పుడే మన ఇల్లు మన గ్రామం మన జిల్లా మన దేశం చాలా అభివృద్ధి జరుగుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఆఫీసర్ రాధాగోపాల్, ఏఎన్ఎం శ్యామల, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొనడం జరిగింది.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్



పెద్దవంగర, మార్చి 8 (వుదయం ప్రతినిధి): రైతులకు సాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రెడ్డి కుంట తండా, కోరిపల్లి, బొమ్మకల్ గ్రామాలలోని కాలువలలో కొన్ని ప్రాంతాల్లో చెట్లు మట్టి కట్టలు ఏర్పడటం వల్ల గ్రామాలకు నీటి ప్రభావం సరిగా జరగలేదని గుర్తించి సొంత ఖర్చులతో కాలువలలోని మట్టి కటలు తొలగించేల చర్యలు తీసుకున్నారు. నీటి ప్రవాహం పునరుద్ధరించబడిందని రైతులకు సాగునీరు నిరాటంకంగా అందించే విధంగా ఏర్పడిందని చెప్పారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝూన్సి రాజేందర్ రెడ్డి గ కృషి వల్ల కాలువల ద్వారా నీరు నిరంతరాయంగా అందుతుందన్న ఆనందంతో, స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని, తక్షణ చర్యలు తీసుకున్నందుకు ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇన్‌చార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగ మురళి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీసు హరికృష్ణ గౌడ్, రెడ్డి కుంట తండా గ్రామ మాజీ సర్పంచ్ జగ్గునాయక్, భానోత్ వెంకన్న, జాటోత్ వెంకన్న, యూత్ నాయకులు భారత్ గోపాల్ పాల్గొని సంతోషంవ్యక్తం చేశారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి : జిల్లా కలెక్టర్



మెదక్, ( 2025 మార్చ్ 08 వుదయం ప్రతినిధి : శనివారం కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపీ వార్డు, ఐపీ వార్డు, ఏఎన్సీ క్లినిక్ ను, సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగుల వివరాల గురించి, వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎప్పుడు చేరారు ? ఏం అయ్యింది ? ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది ? కేంద్రంలో అందించే భోజనం ఎలా ఉంది ? మందులు సమయానుగుణంగా వేస్తున్నారా ? టెస్టులకు వచ్చి ఎంతసేపు అవుతుంది ? అని అడుగగా... ఆరోగ్యం చాలా విలువైందని, ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని రోగులకు సూచించారు.తదుపరి ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను, ఓపీ, ఐపీ రిజిస్టర్లను, మందుల నిల్వల రిజిస్టర్ లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి, వాటి రిపోర్ట్ లను నకాలంలో అందించాలని, ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు. యాంటీబయోటిక్స్, పాము కాటు మందులు, తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లిఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జడ్పీ మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితను

సన్మానించిన నందిన్నె కాంగ్రెస్ పార్టీ నాయకులు



(గద్వాల మార్చ్ 08 వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు జడ్పీ మాజీ చైర్ పర్సన్ గద్వాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సరితను కలసి శాలువాతో సన్మానించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన నందిన్నె కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, నందిన్నె మహదేవ్ మాట్లాడుతూ ప్రతి మహిళా శక్తి ధీరత్వం, వీరత్వం ,మాతృత్వం కలగిన ఒక ధృడమైన బలం గల మహిళా తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు మన మహిళలలే. అని అన్నారు ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తుంది. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , గృహ లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ -2025 ఆర్టీసీలో మహిళా సమైక్య సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి ద్వారా బస్సులకు యజమానులను చేసి వారిలో ఆర్థిక వృద్ధి సాధించడం.ఇలా ఎన్నో పథకాలతో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం మహిళా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తూ దేశానికి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుంది.

ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ నా శుభాకాంక్షలు అభినందనలు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, నందిన్నె మహదేవ్

# వేడుకగా అంజన్న స్వామి పడిపూజ





బాసర మార్చ్ 8 (వుదయం ప్రతినిధి) బాసర మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సత్రంలో శనివారం అంజన్న స్వామి పడిపూజను వేడుకగా నిర్వహించారు. గురు స్వామి శ్రీనివాస్, మురళి, ఆధ్వర్యంలో అంజన్న స్వామికి అభిషేక అర్చన ప్రత్యేక పూజలు చేసి భక్తి గీతాలు ఆలపించారు. అంజన్న స్వాముల భక్తి గీతాలు ఆలాపనతో ప్రాంగణం అంజన్న నామస్మరణతో మారు మ్రోగింది. ఈ సందర్భంగా గాదేవార్ సంతోష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సూచించారు. సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. పడిపూజలో పాల్గొన్న అంజన్న స్వాములను ఆర్యవైశ్య సత్ర యాత్రికునివాస్ ఇంచార్జ్ గాదేవార్ సంతోష్ గాదేవార్ గణేష్ ఆధ్వర్యంలో శాలువలతో సత్కరించారు. అనంతరం స్వాములకు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ధర్మపురి బ్రహ్మోత్సవాలకు మంత్రులకు ఆహ్వానం



ధర్మపురి,మార్చి08(వుదయం విలేకరి): ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో ఈ నెల10 నుండి 22 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో పాల్గొనవలసినదిగా కోరుతూ శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు వారి అధికార నివాసాల్లో మర్యాద పూర్వకంగా కలసి స్వామి వారి శేష వస్త్ర ప్రసాదం అందజేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్ వావిలాల. తిరుపతి, వినయ్ పాల్గొన్నారు.

# కిట్స్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.



కోదాడ టౌన్ మార్చి 8(వుదయం) స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. మహిళలు వివిధ రంగాలలో సాధించిన కృషి విజయాలను గుర్తించడానికి వారిని అభినందించడానికి మహిళా దినోత్సవం మార్చి 8 వ తారీఖున జరుపుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి శ్రీవాణి డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సూర్యాపేట మాట్లాడుతూ మహిళలు పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారని ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారని వివరించారు. మహిళ పైలట్ కుమారి.ఉయ్యాల ఖ్యాతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని విద్యార్థులకు వివరించారు. ప్రముఖ అడ్వకేట్ రాధాకృష్ణమూర్తి విలువైన సలహాలను విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్ నాగార్జున్ రావు గారు విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యం పంపిణి



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : మార్చి వుదయం ప్రతినిధి : మోటకొండూరు మండల ఈనాడు రిపోర్టర్ బోజ్జ రమేష్ మాతృమూర్తి బోజ్జ చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకోని కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, బోజ్జ రమేష్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు పాత్రికేయ మిత్రులు తదితదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

మహిళ ఉద్యోగులకు సన్మానం



లక్షెట్టిపేట, మార్చి 8 (వుదయం ప్రతినిధి) పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం గురు నానక్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఉద్యోగులకు శాలువాలతో ఘనంగా సన్మానించి, గిఫ్టులను అందజేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరిఫ్, జిల్లా ఉపాధ్యక్షులు చింతా అశోక్ కుమార్ మాట్లాడుతూ....కాంగ్రెస్ సర్కార్ తెలంగాణలో మహిళలకు పెద్దపీట వేసి వేసిందన్నారు.తెలంగాణ మహిళల సాధికారిత కోసం వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో అభయ హస్తంతో ముందుకు సాగుతున్నది కాంగ్రెస్ సర్కార్ అన్నారు. మహిళలు అన్ని రంగాలు పనిచేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంజిత్ సింగ్, సయ్యద్ హాజీ, అమీర్ ఖాన్, చంద్రమౌళి, రాజు, దేవా, హాఫీజ్ ,ఫెరోజ్, హాజరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభం - కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి / మార్చి వుదయం ప్రతినిధి : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణంగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం విధితమే. కావునా ఈ నెల 10వ తేది న ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి, వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

# ఘనంగా అంయాదాద్రి

భువనగిరి / మోటకొండూరు : మార్చి వుదయం ప్రతినిధి : అంతర్జాతీయ



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు ఆధ్వర్యంలో మోటకొండూర్ గ్రామ పంచాయతీ మహిళా సిబ్బంది ని శాలువాలతో సన్మానించారు, అనంతరం బిజేపి జిల్లా నాయకులు తండ క్రిష్ణ ఆధ్వర్యంలో మోటకొండూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది ని వేర్వేరుగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.తర్జాతీయ మహిళా దినోత్సవం

# పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ బాక్సులు పంపిణీ



మెదక్ ( 2025 మార్చ్ 08 వుదయం ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు రామాయంపేట పట్టణంలో ఉన్న మున్సిపల్ కార్యాలయం పని చేస్తున్న సీనియర్ మహిళ పరిశుద్ధ కార్మికురాలికి సన్మానం... అలాగే 18 మంది మహిళా పరిశుద్ధ కార్మికురాళ్ల కు వారి సేవలకు గుర్తింపుగా స్టీల్ టిఫిన్ బాక్స్ ల పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా శాఖ అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ బాక్సులను అందజేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దెవే యాదగిరి మాట్లాడుతూ... అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అన్ని రకాల చర్య లు చేపడుతుందనీ తెలిపారు. గతంలో తాను కూడా వార్డు సభ్యునిగా, కౌన్సిలర్ గా ఉన్న సమయంలో పేదలకు సేవా కార్యక్రమం ద్వారా ఆదుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి.జి. శ్రీనివాస శర్మ, వైద్య శిబిరాల నిర్వాహన చైర్మన్ దామోదర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మద్దెల సత్యం, మద్దెల రమేష్, పాతూరు సిద్ధ రాములు, దారం రమేష్, సతీష్ , మాధవ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కేసుల్లో ఇరుక్కుంటే నష్టమే తప్ప లాభం ఉండదు



జయశంకర్ భూపాలపల్లి మార్చి 08(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ప్రసంగించారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి. అఖిల అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు ఎన్. విషువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, బెంచ్ మెంబర్లు లతీఫ్, ఎస్. నాగరాజు, జి. రాజేందర్ ఎం. సంధ్య, డిప్యూటీ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కే. అక్షయు, జి. ప్రియాంక, న్యాయవాదులు ఆనంద రావు, సుధారాణి, కే.కవిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అట్టహాసంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు.



కరీంనగర్ టౌన్ మార్చ్ 08 (వుదయం) మహిళలు అభివృద్ధికి పునాది అని మరియు కుటుంబ సంక్షేమానికి నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కుటుంబ పాలనతో పాటు పలు కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించి సమాజంలో ఉన్నత స్థితిలో కొనసాగుతున్నారని తెలుపుతూ కుటుంబ వ్యవహారాలకు ఎటువంటి విఘాతం కల్గించకుండా సుఖవంతమైన జీవితాన్ని కల్పించేటువంటి శక్తి మహిళలు కలిగి ఉంటారని కొనియాడుతూ ప్రతి మగవారి విజయంలో స్త్రీ పాత్ర విశిష్టమైనదని చెప్పారు. మహిళలు లేని లోకాన్ని ఊహించలేమని మరియు వారి లోటును ఎవరు కూడా పూడ్చలేరని తెలుపుతూ లోకానికి భీజం వేసేటువంటి వారు మహిళలు అని తెలియజేశారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు వారి వారి కార్యకలాపాలలో నిమగ్నమైనప్పటికి మహిళలు వారి ప్రేమ-ఆప్యాయతలను ఎటువంటి భేద-భావాలు లేకుండా చూపెడుతారని దీని ద్వారా వారియొక్క వ్యక్తిత్వాన్ని తెలుసుకోవచ్చని చెప్పారు. నేడు పురుషులకు సమానంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే కాకుండా పైచేయి సాధిస్తున్నారని కొనియాడారు.మహిళలు కేవలం వంటగదికే పరిమితం కాకుండా నేడు సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేదిస్తూ అత్యుత్తమంగా సమాజంలో విజయాలకు పర్యాయపదంగా మారుతున్నారని చెప్పారు. మహిళలు వారు కుటుంబాలను పోషించడమే కాకుండా సమాజంలో ఇతరులకు నైతిక విలువల పట్ల అవగాహన కల్పించి వాటిని పాటించే విధంగా ప్రోత్సాహాన్ని అందించాలని చెప్పారు. నేడు అనేక సందర్భాలలో మహిళలు అగ్రభాగాన నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.మహిళలు అన్ని రంగాలలో ధైర్యంతో మరియు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి దేశ అభివృద్ధికి పాటు పడాలని సూచిస్తూ భావితరాన్ని సరియైన మార్గంలో పయనించేందుకు చేయూత నందించాలని సూచించారు. వేడుకలలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికై అహర్నిషలు కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మరియు వారికి బాల్యం గుర్తుకు వచ్చేలా పలు వినోదభరితమైన క్రీడా పోటీలను నిర్వహించారు.మహిళ ఉపాధ్యాయులు ప్రదర్శించినటువంటి మహిళ సమాజానికి దేవత, మహిళ వేలుకో - సమాజాన్ని ఏలుకో మహిళదినోత్సవం, మహిళ నీవే సమాజానికి ప్రతీక, స్త్రీ శక్తి అనంతమైన శక్తి నృత్యాలు చాలా ఆలోచింపజేశాయి మరియు మహిళ సిబ్బందిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి సీఐ నరేందర్

మహిళా కానిస్టేబుల్ లకు సన్మానం



లక్షెట్టిపేట, మార్చి 8 (వుదయం ప్రతినిధి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీఐ అల్లం నరేందర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీఐ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు తమ సత్తా చాటుతున్నారని తెలిపారు. పోలీస్ వృత్తిలో సైతం మహిళలు రాణిస్తూ ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై 2 రామయ్య, ఏ ఎస్సై అన్వర్ సిబ్బంది పాల్గొన్నారు.

